RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక



విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | గురువారం 23, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :32 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

# బెంగాల్‌లో బాబ్రీ మసీదు

# కట్టనీయం: అమిత్‌షా

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి ఘాటు విమర్శలు చేశారు. మమతా దీదీ ఎంత బలంగా కోరుకున్నా, ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా బెంగాల్‌లో బాబ్రీ మసీదును బీజేపీ కట్టనీయదని స్పష్టం చేశారు. టీఎంసీ సిండికేట్ ముఠాలను బెంగాల్ నుంచి పారిపోయేలా చేస్తామన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ ఈనెల 23న జరుగను ఒడగా, రెండో విడత ప్రచారంలో భాగంగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని డుమ్ డుమ్ ఉత్తర్ ఏరియాలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా పాల్గొన్నారు. 'ఇవాళ బెంగాల్ మొత్తం సిండికేట్లమయంగా మారింది. సిమెంట్, ఇసుక, ఇటుకలు ఏమి కావాలన్నా మీరు సిండికేట్లకు డబ్బులు చెల్లించాలి. డుమ్ డుమ్ ప్రజలకు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈనెల 5వ తేదీ తర్వాత ఈ సిండికేట్ సభ్యులు తట్టాబుట్టా సద్దుకుని బెంగాల్ నుంచి పారిపోవడమో, వసలపోవడమో జరుగుతుంది' అని అమిత్‌షా అన్నారు.హుమయూన్ కబీర్ పేరుతో బాబ్రీ మసీదు నిర్మించాలని మమతాబెనర్జీ కోరుకుంటున్నారని అమిత్‌షా విమర్శించారు. '



వార్త 2లో



## పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది.. ప్రధాని మోదీ ట్వీట్..

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయ్యింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. 2025 ఏప్రిల్ 22న ఉగ్రవాదుల చేతిలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

2



## ఎమ్మెల్సీల నియామకంపై విచారణ వాయిదా.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

తెలంగాణలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించిన వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జులై 22వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం కొత్తగా సిఫార్సు చేసిన అభ్యర్థులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్‌కు మరికొంత సమయం కావాలని అటార్నీ జనరల్ కోరడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

2



2

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నాదెండ్ల భాస్కరరావు గత ఆరు నెలలుగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. 20 రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాదెండ్ల.. ఆరోగ్యం మరింత క్షీణించడంతో కన్నుమూశారు.



## ఖర్గే వ్యాఖ్యలపై ఈసీకి బీజేపీ ప్రతినిధి బృందం ఫిర్యాదు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్ (ఙుఙ)ను కలిసింది. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది అత్యంత వివాదాస్పదమైన, వ్యక్తిగత దూషణగా బీజేపీ ప్రతినిధులు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని, బహిరంగ క్షమాపణలు చెప్పించాలని కోరారు. ఈసీఐని కలిసిన ప్రతినిధి బృందంలో నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు. అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు ఉన్నారు.

వార్త 2లో

## కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు: మంత్రి ఉత్తమ్

కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ ఈరోజు (బుధవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు.



2

## కాళేశ్వరం విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం: కిషన్‌రెడ్డి

కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకత వకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేది కకు సంబంధించి ఈరోజు( బుధవారం) తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతం గా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.

2





2

## కెసిఆర్‌ను కాపాడేందుకు రేవంత్ శతవిధాల ప్రయత్నిస్తున్నారు: బండి సంజయ్

## ఆర్టిసి సమ్మె.. పురుషులకు బస్సులో ఉచిత ప్రయాణం..

**పెద్దపల్లి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసి సమ్మె కొనసాగుతోంది. బుధవారం ఉదయం నుంచి ఆర్టిసి బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. పెద్దపల్లి జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని డిపో నుంచి ఆర్టిసి అద్దె బస్సులను నడుపుతోంది. డ్రైవర్లను ఏర్పాటు చేసుకొని పోలీసు బందోబస్తు మధ్య వీటిని తిప్పుతోంది. కండక్టర్లు అందుబాటులో లేకపోవడంతో పురుషులకు టికెట్లు తీసుకోవడం లేదు. దీంతో ప్రయాణికులందరూ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు.



## హైకోర్టు తీర్పు ఎవరికీ చెంపపెట్టు కాదు: కోదండరాం



**హైదరాబాద్,**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై టీజేఏసీ అధ్యక్షులు కోదండరాం స్పందించారు. హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని, లోపాలు ఉన్నాయని కాగ్, విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లు ఇచ్చాయని తెలిపారు. ఈ నివేదికల ఆధారంగా కూడా చర్యలు తీసుకోవచ్చన్నారు. విచారణ చేయకపోతే సీబీఐదే తప్పవుతుందని టీజేఏసీ అధ్యక్షులు చెప్పుకొచ్చారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని తెలుస్తున్నప్పుడు చర్యలు తీసుకోడానికి ఇబ్బంది ఏంటని కోదండరాం ప్రశ్నించారు. 'బ్యారేజ్ నిర్మాణంలో పిల్లర్లు కుంగిపోయినవి మనకు కనిపిస్తుంది కదా... ఇంకేం కావాలి' అని అన్నారు. కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు ఎవరకీ చెంపపెట్టు కాదని కోదండరాం స్పష్టం చేశారు.

# ఖర్గే వ్యాఖ్యలపై ఈసీకి బీజేపీ ప్రతినిధి బృందం ఫిర్యాదు

**న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్ (జుజ)ను కలిసింది. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది అత్యంత వివాదాస్పదమైన, వ్యక్తిగత దూషణగా బీజేపీ ప్రతినిధులు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని, బహిరంగ క్షమాపణలు చెప్పించాలని కోరారు. ఈసీఐని కలిసిన ప్రతినిధి బృందంలో నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు. అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు. ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. దీనికి ముందు, ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ మంగళవారం ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది. భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 175 కింద ఇది నేరమని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలబడతాయని తెలిపింది. కాంగ్రెస్ అధ్యక్షుడి చేత బహిరంగ క్షమాపణ చెప్పించాలని ఈసీని కోరింది.

### ఖర్గే వివరణ

అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో ప్రశ్నిస్తూ, ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు.

# బెంగాల్‌లో బాబ్రీ మసీదు కట్టనీయం: అమిత్‌షా

**నార్త్ 24 పరగణాలు: న్యూస్‌వార్ ప్రతినిధి**

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (రూఎత్ ాఘ్రుప్త) మరోసారి ఘాటు విమర్శలు చేశారు. మమతా దీదీ ఎంత బలంగా కోరుకున్నా, ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా బెంగాల్‌లో బాబ్రీ మసీదును బీజేపీ కట్టనీయదని స్పష్టం చేశారు. టీఎంసీ సిండికేట్ ముఠాలను బెంగాల్ నుంచి పారిపోయేలా చేస్తామన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ ఈనెల 23న జరుగనుండగా, రెండో విడత ప్రచారంలో భాగంగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని డుమ్ డుమ్ ఉత్తర్ ఏరియాలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా పాల్గొన్నారు. 'ఇవాళ బెంగాల్ మొత్తం సిండికేట్లమయంగా మారింది. సిమెంట్, ఇసుక, ఇటుకలు ఏమి కావాలన్నా మీరు సిండికేట్లకు డబ్బులు చెల్లించాలి. డుమ్ డుమ్ ప్రజలకు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈనెల 5వ తేదీ తర్వాత ఈ సిండికేట్ సభ్యులు తట్టాబుట్టా సద్దుకుని బెంగాల్ నుంచి పారిపోవడమో, వసలపోవడమో జరుగుతుంది' అని అమిత్‌షా అన్నారు. హుమయూన్ కబీర్ పేరుతో బాబ్రీ మసీదు నిర్మించాలని మమతాబెనర్జీ కోరుకుంటున్నారని అమిత్‌షా విమర్శించారు. 'ఎవరూ ఆందోళన చెందవద్దు. మమతా దీదీ ఎంత గట్టిగా కోరుకున్నప్పటికీ బెంగాల్‌లో బాబ్రీ మసీదు నిర్మాణాన్ని బీజేపీ అనుమతించే ప్రసక్తే లేదు' అని అన్నారు. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, దుర్గాపూర్ మెడికల్ కాలేజీ, సౌత్ కోల్‌కతా లా కాలేజీలో ఘటనలు చూస్తే రాష్ట్రంలో శంతిభద్రతలు ఎంత దయనీయంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. రాత్రివేళల్లో మహిళల సంచారంపై



మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మే 5 తర్వాత ఆ పరిస్థితి ఉండదని, చిన్నారి ఆడపిల్లలు కూడా ధైర్యంగా స్కూటరుపై బయటకు వస్తే ఏ దుండగుడు అడ్డుకునే పరిస్థితి ఉండదని చెప్పారు. 'బంగారు బంగ్లా' కలను బీజేపీ సాకారం చేస్తుందని, బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని తిరిగి సుసంపన్న చేస్తుందని అన్నారు.

### కాంగ్రెస్ ఖాతా కూడా తెరవదు..

కాంగ్రెస్ పార్టీ తమిళనాడు, పుదుచ్చేరిలో రెండంకెల స్థాయిలో కూడా సీట్లు తెచ్చుకోలేదని, బెంగాల్‌లో ఆ పార్టీ ఖాతా తెరిచే పరిస్థితి కూడా లేదని అమిత్‌షా అన్నారు. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించే వారికే ప్రజలు ఓటు వేయాలని, ఈ ఎన్నికలు ఒక ఎమ్మెల్యేనో, ప్రభుత్వాన్నో ఎన్నుకోవడానికే సంబంధించి ఎన్నికలు కావని, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలని చెప్పారు. 294 అసెంబ్లీ స్థానాలున్న బెంగాల్‌లో తొలివిడత 152 నియోజకవర్గాల్లో ఈనెల 23న పోలింగ్ జరుగునుండగా, తక్కిన స్థానాల్లో ఈనెల 29న పోలింగ్ జరుగుతుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది.. ప్రధాని మోదీ ట్వీట్..

**ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి**

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయ్యింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. 2025 ఏప్రిల్ 22న ఉగ్రవాదుల చేతిలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు దేశం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉగ్రవాదానికి భారతదేశం ఎన్నటికీ తలొగ్గదని హెచ్చరించారు. ఇలాంటి హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

### ప్రధాని మోదీ ట్వీట్..

'గతేడాది ఇదే రోజున జరిగిన దారుణమైన పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరించుకుంటున్నా. వారిని ఎన్నటికీ మరచిపోలేము. ఈ నష్టం నుంచి కోలుకుంటున్న మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఒక దేశంగా మనం దుఃఖంలోనూ, సంకల్పంలోనూ ఐక్యంగా నిలబడ్డాం. భారతదేశం ఏ రూపంలోనూ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఉగ్రవాదుల హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావు' అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

# కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి**

కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (వీఅఅఅర్వతీ ఖుఎ ఖబఖుతీ =వుఎుఎ) స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ ఈరోజు (బుధవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని తెలిపారు. కమిషన్ ఫైండింగ్స్‌ను కూడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పుకొచ్చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952లోని సెక్షన్ 3 ప్రకారం +ూ.వీం.చీశీ.6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

### బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు..

కమిషన్ ఏర్పాటు అధికార పరిధిని మించింది కాదని.. అసమంజసం కాదని, అక్రమం కాదని కూడా న్యాయస్థానం స్పష్టం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపిందని చెప్పారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే టెక్నికల్ అంశాన్ని తప్పుపట్టిందన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికే తమ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. సీబీఐకు లేఖ రాశామని ప్రస్తావించారు. ఈ రోజు వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదని.. న్యాయస్థానం ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ముమ్మాటికీ నిజమన్నారు. ప్రాజెక్టుకు ఎంచుకున్న సైట్ నుంచి డిజైన్ల నుంచి నిర్మాణాలు, నిర్వహణ అన్నిచోట్ల అవకతవకలు జరిగాయని.. అన్నీ లోపాలే ఉన్నాయని.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి నోటీసులు ఇవ్వలేదనే కారణంగా, వాళ్లపై కమిషన్ చేసిన రిమార్క్స్ మాత్రమే ఇన్ ఆపరేటివ్‌గా ఉంటాయని హైకోర్టు తెలిపిందని అన్నారు. ఇది పూర్తిగా ప్రొసిజరల్, టెక్నికల్ అంశమని చెప్పుకొచ్చారు.

### కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయింది..

కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయిందన్నారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ బ్యారేజీ దగ్గరికి వెళ్తే ఎవరికైనా కుంగిన తీరు కనబడుతుందన్నారు. లక్ష కోట్లతో కట్టిన బ్యారేజీ మూడేండ్లకే కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టు వాళ్ల హయంలోనే కుంగిపోయిందన్నారు. అందుకు కారణాలేమిటో తేల్చాల్సిన బాధ్యత.. తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా బ్యారేజీల కుంగుబాటుకు దారి తీసిన కారణాలు, డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపాలపై తమ ప్రాథమిక నివేదికను బీఆర్ఎస్ హయాంలోనే సమర్పించిందని అన్నారు. బ్యారేజీలకు ఎంచుకున్న ప్రాజెక్టు సైట్ నుంచి డిజైన్లు, నిర్మాణంలో జరిగిన లోపాలన్నింటినీ తమ ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ కమిషన్ బయటపెట్టిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన రిటైర్డ్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా ఇంజనీర్లను, ఐఏఎస్‌లను, అప్పటి పరిపాలనా బాధ్యులను విచారించి తమ నివేదికను వెల్లడించిందన్నారు. బాధ్యులెవరు, దోషులెవరు.. ఎక్కడెక్కడ తప్పులు జరిగాయని చెప్పారు. ఏమేం లోపాలున్నాయో.. ఎన్డీఎస్ఏతో పాటు విజిలెన్స్, పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలపై ఆగస్టులోనే ప్రభుత్వం అసెంబ్లీలో చర్చకు పెట్టిందని ప్రస్తావించారు.

### సీబీఐ విచారణకు ఇబ్బంది లేదు..

విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికల ఆధారంగా దర్యాప్తు జరపాలని సీబీఐ విచారణకు ప్రభుత్వం లేఖ రాసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఈ దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ జీవోతో పాటు నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. హైకోర్టు తీర్పుతో సీబీఐ విచారణకు ఎలాంటి ఇబ్బంది లేదు. తీర్పు కాపీ వచ్చాక ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని అన్నారు. రెండేళ్లుగా ఆ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు అందలేదని చెప్పుకొచ్చారు. ప్రతి ఏడాది ఈ ప్రాజెక్టు పేరిట ప్రభుత్వం రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు అప్పులు, వడ్డీలు భరిస్తుందన్నారు. కేవలం రెండు ఫిల్లర్లు కాదని.. మొత్తం ఫౌండేషన్.. మొత్తం మూడు బ్యారేజీల పునాదులు అనుమానాస్పదంగా ఉన్నాయని ఇప్పటికే దేశంలో పేరొందిన సంస్థల నిపుణులందరూ అభిప్రాయపడ్డారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా మానవ తప్పిదమని చెప్పుకొచ్చారు. దేశంలోనే ఇది అతి పెద్ద విధ్వంసమన్నారు. అమూల్యమైన ప్రజాధనం వృథా అయిందని.. దీనికి బాధ్యులెవరో ప్రజల ముందు నిలబెట్టాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

# కాళేశ్వరం విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ న్యూస్‌వార్ ప్రతినిధి**

కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకత వకలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేది కకు సంబంధించి ఈరోజు(బుధవారం) తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ.. వాటిని చట్టపరంగా సమర్థవంతం గా కోర్టు ముందు ప్రవేశపెట్టడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఆధారాలను సమర్పించలేకపోవడం వల్ల, కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపితమైందని ఎద్దేవా చేశారు.

### హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు..

ఈరోజు రాష్ట్ర హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కిషన్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే.. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పెద్ద పెద్ద హామీలు ఇచ్చారని ప్రస్తావించారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని సీఎం అన్నారని చెప్పారు.. అలాగే, ఫార్ములా వన్ రేస్ పేరు మీద చేసిన ఖర్చులు, డ్రగ్స్ కేసు, భూ ఆక్రమణలు, భూ కేటాయింపులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని.. అవినీతి సొమ్మును కక్కిస్తానని పదే పదే రేవంత్‌రెడ్డి ప్రకటించినప్పటికీ వాటిపై ఒక్కటంటే ఒక్క చర్య కూడా ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై.. రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడానికి కారణం.. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న దోస్తీయేనని విమర్శించారు.

# ఎమ్మెల్సీల నియామకంపై విచారణ వాయిదా.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

హైదరాబాద్, తెలంగాణలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించిన వివాదంపై సుప్రీం కోర్టులో విచారణ జులై 22వ తేదీకి వాయిదా పడింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కొత్తగా సిఫార్సు చేసిన అభ్యర్థులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్‌కు మరికొంత సమయం కావాలని అటార్నీ జనరల్ కోరడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసిన ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ (అజారుద్దీన్) ల నియామకంపై కొత్త గవర్నర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అటార్నీ జనరల్ వెంకటరమణి ధర్మాసనానికి వివరించారు. ఈ నెల 31తో ఆరు నెలల గడువు ముగుస్తున్న తరుణంలో, గవర్నర్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఈ విచారణను కొనసాగించాలా లేదా ముగించాలా అన్నది తేలుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.

# మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

**హైదరాబాద్,**

మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నాదెండ్ల భాస్కరరావు గత ఆరు నెలలుగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. 20 రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాదెండ్ల.. ఆరోగ్యం మరింత క్షీణించడంతో కన్నుమూశారు.

**1978లో ఎమ్మెల్యేగా..**

నాదెండ్ల భాస్కరరావు 1935 జూన్ 23న గుంటూరులో జన్మించారు. 1978లో విజయవాడ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1983లో గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. చెన్నారెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 1984 ఆగష్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకూ కేవలం 31 రోజుల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాష్ట్ర చరిత్రలో అత్యల్పకాలం పదవిలో ఉన్న సీఎంగా నాదెండ్ల నిలిచారు.

# కెసిఆర్‌ను కాపాడేందుకు రేవంత్ శతవిధాల ప్రయత్నిస్తున్నారు: బండి సంజయ్

**హైదరాబాద్:**

కాళేశ్వరంపై హైకోర్టులో వాదనలు వినిపించడంలో ప్రభుత్వం విఫలమైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల లోపాలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును హై కోర్టు నిలిపివేసింది. ఆ రిపోర్టు ఆధారంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులపై చర్యలు తీసుకోవద్దని హై కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై సంజయ్ మాట్లాడుతూ.. కెసిఆర్‌ను కాపాడేందుకు రేవంత్ రెడ్డి శతవిధాలా ప్రయత్నిస్తున్నారని అన్నారు. కెసిఆర్, రేవంత్ కాంప్రమైజ్ పాలిటిక్స్‌కు కాళేశ్వరం నిదర్శనమి పేర్కొన్నారు. "కాంగ్రెస్ పెద్దలకు మూటలు వెళ్తున్నాయి.. ఇక్కడ కేసులు మూసేస్తున్నారు. కెసిఆర్, రేవంత్ క్విడ్ ప్రోకోను ప్రజలు గమనిస్తున్నారు" అని సంజయ్ అన్నారు.

# కర్నాటకలో అమెరికా మహిళపై అత్యాచారం

**బెంగళూరు:**

భారత్ లో అమెరికా మహిళపై అత్యాచారం జరిగిన సంఘటన కర్నాటక రాష్ట్రం కొడుగు జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... అమెరికాకు చెందిన ఓ మహిళ పర్యాటకురాలుగా భారత్ కు వచ్చింది. కుట్రా గ్రామంలో హోమ్ స్టేల్ లో జార్ఖండ్ కు చెందిన వృజేష్ కుమార్ పని చేస్తున్నాడు. సదరు హోమ్ స్టేల్ అమెరికా మహిళ బస చేసింది. సదరు మహిళకు హోమ్ స్టే యజమాని మత్తు మందు ఆమెపై అత్యచారం చేశాడు. ఈ విషయం బయటకు చెప్పకుండా ఫోన్ లాక్కొవడంతో పాటు వైఫ్ ను ఆఫ్ చేశారు. దీంతో తాను మైసూర్ కు వెళ్తున్నానని చెప్పి అక్కడి నుంచి మహిళ బయటపడి అమెరికాకు వెళ్లిపోయింది. తనపై ఇద్దరు అత్యాచారం చేశారని భారత ఎంబసీలో సదరు మహిళ ఫిర్యాదు చేసింది. భారత ఎంబసీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# పిసిబి మాజీ సిఇవో కీలక నిర్ణయం.. ఐసిసిలో ముఖ్యమైన పదవికి గుడ్‌బై

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ సిఇవొ వాసిమ్ ఖాన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నుంచి ఆయన వైదొలిగారు. ఐసిసి జనరల్ మేనేజర్ పదవికి గుడ్‌బై చెప్పేశారు. నాలుగేళ్ల పాటు ఆ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన ఇప్పుడు ఆ పదవిని వీడారు. జెఫ్ అల్లార్డస్ నుంచి 2022లో వాసిమ్ ఖాన్ బాధ్యతలను స్వీకరించారు. అంతకు ముందు ఆయన పిసిబి సిఇవొగా మూడేళు పనిచేశారు. ఇప్పుడు వైదొలిగినా.. మరో పదవీబ బాధ్యతలను తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

న్యూస్ వార్ వార్తా పత్రిక

# తమిళ భవిష్యత్ కోసం ఎన్‌డిఎకు ఓటేయండి

### పూర్వవైభవం రావాలంటే మార్పు రావాలి
### మోడీ నేతృత్వంలో దేశానికి సమర్థ నాయకత్వం
### ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు మీడియా సమావేశం

చెన్నై,

:తమిళ ప్రజల భవిష్యత్తు కోసం తానే స్వయంగా చెన్నైకి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపుతో ఆలోచిస్తారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు ఓటు వేయాలని ఆయన కోరారు. తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశంలో చెన్నై కీలక స్థానంలో ఉందని.. ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. నగర అభివృద్ధి గణనీయంగా మందగించిందని.. చెన్నై ఎయిర్‌పోర్టు పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారు. బెంగళూరు, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందాయని.. ఐటీ, మౌలిక వసతులు, పెట్టుబడుల విషయంలో ముందున్నాయని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తమిళనాడులో సీఎం చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఎన్డీఏకి మద్దతు కోరుతూ చెన్నైలో చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు ఎన్‌డిఎ నేతలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'తమిళనాడుకు గొప్ప చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉంది. ఒకప్పుడు చెన్నై ప్రధాన కేంద్రంగా సినీ పరిశ్రమ, ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉండేవి. నా వివాహం కూడా ఇక్కడే జరిగింది. ఈ నగరంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, అన్నాదురై వంటి మహానుభావులు తమిళనాడులో జన్మించారు. దేశానికి గొప్ప మేధావులను ఈ రాష్ట్రం అందించింది. కానీ, ప్రస్తుతం చెన్నైలో లా అండ్ ఆర్డర్




పరిస్థితి దెబ్బతింది. మహిళలపై నేరాలు సుమారు 59 శాతం మేర పెరిగాయి. కస్టోడియల్ డెత్ కేసులూ పెరిగాయి. నకిలీ మద్యం ఘటనలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. చెన్నై ఇన్‌ఫ్రాస్టక్చర్‌లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. 1995 నుంచి చాలా రోడ్లు అలానే ఉన్నాయి. వర్షాలు పడితే నగరంలో రోడ్లు మునిగిపోతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. ?తమిళనాడుకు కేంద్రం నుంచి సమృద్ధిగా నిధులు వచ్చాయి. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌కు ఎంజీ రామచంద్రన్ పేరు పెట్టింది కేంద్ర ప్రభుత్వమే. ?హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతాయి. ప్రకాశవంతమైన భవిష్యత్, మంచి ఉద్యోగ అవకాశాలు కావాలంటే ప్రజలు ఈసారి జాగ్రత్తగా, తెలివిగా ఓటు వేయాలి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర సమన్వయం ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కేవలం రాజకీయ కారణాలతో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వెళ్లకూడదు. రాజకీయ లాభాల కోసం రాష్ట్రానికి నష్టం చేయడం సరైంది కాదు. అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోదీకి సహకరించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను కాంగ్రెస్, డీఎంకే పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు రావాల్సిన ప్రాతినిధ్యాన్ని అడ్డుకుని ద్రోహం చేశాయి. దక్షిణాది రాష్ట్రాలకు లెక్కల ప్రకారం సీట్లు తగ్గుతాయని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవానికి సీట్లు పెరుగుతాయి. బిల్లులో స్పష్టంగా సీట్ల పెంపు గురించి పేర్కొన్నారు. తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లు ఉండగా.. 59కి పెరిగే అవకాశం ఉంది. ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ పార్లమెంట్ సీట్లు పెరుగుతాయి. డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు. సమతుల్యమైన ఫార్ములాతోనే సీట్ల పునర్విభజన జరుగుతుంది. కానీ ప్రస్తుత జనగణన ఆధారంగా చూస్తే దక్షిణాది రాష్ట్రాలు వెనుకపడే ప్రమాదం ఉంది. ఆర్థిక సంస్కరణల వల్లే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. పర్ క్యాపిటా ఆదాయం గణనీయంగా పెరిగింది. నేను కూడా ద్రవిడ వ్యక్తినే. దక్షిణాది అభివృద్ధి పట్ల నాకు ప్రత్యేక దృష్టి ఉంది. ??ముందుచూపు ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే విజనరీ లీడర్ మోదీ. ఈసారి ఎన్నికల్లో ఎన్డీయేకే మద్దతు తెలుపుదాం' అని చెప్పుకొచ్చారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రం ఉదారంగా నిధులు ఇస్తున్నప్పుడు వినియోగించుకోవాలి కదా. సంక్షేమ కార్యక్రమాల కోసం చెన్నైకి కేంద్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చింది. కేంద్ర నిధులను దారి మళ్లించడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు.

## సంపాదకీయం...

# వామపక్షాలన్నీ కలిస్తేనే గెలుపు

భారతదేశ సామాజిక, రాజకీయ ముఖచిత్రంపై ఎర్రజెండా ఒక చెరగని సంతకం. దానికో ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. అయితే, వందేళ్ల ప్రస్థానం తర్వాత కూడా 'అధికారం' అనే గమ్యం ఎందుకు అగమ్యగోచరంగా మారింది? సిద్ధాంతం పటిష్టంగా ఉన్నా, ఆచరణలో ఎక్కడ అడుగులు తడబడ్డాయి? ప్రజల నాడిని పట్టుకోవడంలో జరిగిన పొరపాట్లను సమీక్షించుకోవాలి. 'ప్రజల నుండి... ప్రజల వైపుగా' ఒక నూతన ప్రయాణాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఉంది. కేవలం సిద్ధాంతాల చట్రంలో కాకుండా, భారతీయ మట్టి వాసనను, ఇక్కడి మనుషుల మనస్తత్వాన్ని పుణికిపుచ్చుకోవాలి. 'పుస్తకంలో ఉన్న సిద్ధాంతం కేవలం అక్షరం.. ప్రజల ఆకలిని తీర్చినప్పుడే అది అధికారం!' 'పుస్తకాల్లో ఉన్న మార్క్సిజం విజ్ఞానాన్ని ఇస్తుంది.. కానీ ప్రజల కళ్లలో ఉన్న కన్నీటిని తుడిచే మార్క్సిజం అధికారాన్ని ఇస్తుంది.' కమ్యూనిజం అంటే కేవలం రష్యా, చైనా విప్లవాల చరిత్రకాదు. భారతదేశంలో ఎర్రజెండా గెలవాలంటే, అది ఇక్కడి సామాజిక రుగ్మతలపై ఎక్కుపెట్టిన అస్త్రం కావాలి. అణచివేత ఎక్కడ ఉన్నా అక్కడ ఎర్రజెండా ఉండాలి. అది ఆర్థిక దోపిడీ కావచ్చు లేదా వేలఏళ్లుగా పేరుకుపోయిన కులవివక్ష కావచ్చు. ఎర్రజెండా మహాత్మా జ్యోతిరావు పూలే, – అంబేద్కర్ ఆశయాలను' తన భుజానికెత్తుకోవాలి. భారతదేశం కేవలం 'వర్గాల' దేశం కాదు, ఇది 'వర్ణాల' దేశం కూడా. ఇక్కడి పేదరికం వెనుక కేవలం ఆర్థిక కారణాలే లేవు, శతాబ్దాల సామాజిక వివక్ష ఉంది. మార్క్సిజాన్ని కేవలం ఆర్థిక కోణంలోనే చూడటం వల్ల, భారతీయ ఆత్మ అయిన 'కులం' అనే సంకెళ్లను తెంచడంలో ఎర్రజెండా కొంత వెనకబడింది. 'మనువాదం నుంచి మనిషికి విముక్తి పెట్టుబడిదారీ వ్యవస్థ నుంచి శ్రమకు విముక్తి' అనే రెండు కత్తులను ఎర్రజెండా ధరించాలి. అప్పుడే అది సామాన్యుడి ఆయుధమవుతుంది. ప్రజల నుండి కమ్యూనిస్టు నాయకులు పుట్టాలి. నాయకత్వం అనేది ఒక హోదాగా కాకుండా, ప్రజల కష్టాలను మోసే బాధ్యతగా మారాలి. సామాన్యుడికి తన కష్టం వస్తే గుర్తొచ్చే మొదటి వ్యక్తి ఎర్రజెండా కార్యకర్త కావాలి. నాయకులు ఎసి గదుల్లో చర్చలు జరపడం కంటే, ఎండలో శ్రమిస్తున్న కూలీతో, పొలంలో ఉన్న రైతుతో, ఐటి ఆఫీసులో ఒత్తిడి ఎదుర్కొంటున్న యువతతో మమేకం కావాలి. నాయకత్వం అంటే ప్రసంగాలు చేయడం కాదు, ప్రజల కష్టాల్లో భాగస్వామి కావడం. కమ్యూనిస్ట్ పార్టీల నాయకత్వం ప్రజాబాహుళ్యం నుంచి, ముఖ్యంగా దళిత, బహుజన, మైనారిటీ వర్గాలనుంచి ఎదగాలి. నాయకుడు ప్రజలకు 'మార్గదర్శి'గా మాత్రమే కాదు, 'సొంత మనిషి'గా కనిపించాలి. 'నాయకుడు అంటే జెండా పట్టుకునేవాడు కాదు, ప్రజల గుండె చప్పుడిని తన జెండాగా మార్చుకునేవాడు. హడావుడి 'బిల్లు'తో సాధించిందేమిటి? భారతదేశం మత విశ్వాసాలు కలిగిన దేశం. ఇక్కడ 'నాస్తికత్వం' కంటే 'మానవత్వం' ముఖ్యం. భారతీయ సామాన్యుడికి మతం అనేది ఒక భావోద్వేగం. 'మతం మత్తుమందు' అనే నిర్వచనాన్ని నేరుగా ప్రజలపై రుద్దడంవల్ల ఉద్యమం ప్రజలకు దూరమైంది. మతాన్ని విమర్శించడం కంటే, మతం పేరుతో సాగుతున్న రాజకీయాలను, దోపిడీని ఎండగట్టాలి. మనిషిని మనిషిగా గౌరవించే సంస్కృతిని నిర్మించాలి. ఆధ్యాత్మికతకు, మతోన్మాదానికి మధ్య ఉన్న తేడాను గుర్తించాలి. శ్రమజీవుల సంస్కృతిని, జానపద కళలను, గ్రామదేవతల పండుగలను విప్లవ భావజాలంతో అనుసంధానించాలి. ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూనే, వారిని దోపిడీ నుంచి రక్షించాలి. 'ముక్కలైన ఎరుపు – ఒక్కటి కావాలి'. వ్యక్తిగత ఇగోలను పక్కన పెట్టి, పేదవాడి రాజ్యస్థాపన కోసం అన్ని వామపక్షాలు ఒకే జెండా కిందకు రావాలి. అప్పుడే అది ప్రజల్లో గెలుపుపై ధీమాను నింపుతుంది. సిద్ధాంతపరమైన చిన్న చిన్న భేదాలవల్ల పార్టీలు ముక్కలవ్వడం కేవలం శత్రువుకే లాభం చేకూరుస్తుంది. చీలికలు ఎప్పుడూ బలహీనతనే ఇస్తాయి. సిద్ధాంత చర్చల పేరుతో ముక్కలైన ఎరుపు ఇవాళ ఒక్కటవ్వాల్సిన చారిత్రక సంధికాలంలో ఉంది. కార్యకర్తలు, నాయకులు ఇగోలను పక్కన పెట్టి 'ఒకే జెండా ఒకే అజెండా' వైపు రావాలి. పది మంది పది దిశల్లో లాగితే రథం కదలదు, అందరూ ఒక్కటై లాగితేనే అది విజయ తీరాలకు చేరుతుంది. ఆధునికతను ఆహ్వానించడం ద్వారా 21వ శతాబ్దపు సవాళ్లను అధిగమించాలి. నేడు శ్రమ దోపిడీ డిజిటల్ రూపంలో జరుగుతోంది. సోషల్ మీడియాను, టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. యువతకు అర్థమయ్యే భాషలో, ఆసక్తికరమైన పద్ధతుల్లో సమానత్వం గురించి చెప్పాలి. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదు.. అభివృద్ధి అంటే ఉచిత విద్య, మెరుగైన వైద్యం, ప్రతి చేతికీ పని, పనికి తగ్గ వేతనం ఉండాలని బలంగా చాటాలి. కార్పొరేట్ శక్తుల నుంచి ప్రకృతి వనరులను రక్షించాలి. ఆధునిక టెక్నాలజీని సామాన్యుడి సేవలో ఉపయోగించాలి. నేటి తరం యువతకు ఐటి ఉద్యోగాలు, స్టార్టప్‌లు, డిజిటల్ స్వేచ్ఛ ముఖ్యమని గుర్తించాలి. 'జెండా ఎర్రగా ఉందని కాదు.. అది గుండె రక్తంలా ప్రతి మనిషిలోనూ ప్రవహిస్తుందని నిరూపించాలి. 'ఎర్రజెండా అంటే కేవలం ధర్నాలు, ఆందోళనలు కాదు. అది ఒక ప్రత్యామ్నాయ జీవన విధానం కావాలి. ప్రజల విద్య, వైద్యం, పెళ్లిళ్లు, కష్టసుఖాల్లో పార్టీ ఒక కుటుంబంలా ఉండాలి. ప్రజల మనసు గెలవకుండా ఎన్నికల్లో గెలవడం అసాధ్యం. చర్చలకు 'యురేనియం' అడ్డంకి ఎర్రజెండా ప్రయాణం వంద ఏళ్లకే ఆగిపోయేది కాదు. ఇది నిరంతర ప్రవాహం. సిద్ధాంతంపట్ల నిబద్ధత, ఆచరణలో పారదర్శకత, ప్రజల పట్ల అంకితభావం ఉన్నప్పుడు ప్రజలే నాయకత్వాన్ని స్వీకరిస్తారు. ప్రజలను ఐక్యం



చేయడమే మన కర్తవ్యం. ప్రజల నుండి పుట్టిన ఈ ఉద్యమం, తిరిగి ప్రజల వైపుకు వెళ్లినప్పుడే.. ఎర్రకోటపై ఎర్రజెండా రెపరెపలాడుతుంది. గడిచిన 100ఏళ్ల అనుభవాల పాఠం.. రాబోయే కాలం ప్రజావిజయాల కేతనం. మనువాదాన్ని మట్టికరిపిస్తూ, మతతత్వశక్తులను తరిమికొడుతూ, కార్పొరేట్ కబంధ హస్తాలనుంచి దేశాన్ని రక్షించాలంటే.. ఎర్రజెండా వెలుగులో భారత జాతీయవాద కమ్యూనిజం ఒక్కటే శరణ్యం. అణగారిన వర్గాల ఆశలు, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు కలిసిన రోజున భారతదేశంలో 'ప్రజా ప్రభుత్వం' ఏర్పడటం ఖాయం. 'సూర్యుడు అస్తమించేది చీకటికోసం కాదు.. రేపటి ఉదయం నూతన కాంతితో ఉదయించడం కోసం.'

# వైసిపి రాజకీయ పార్టీ కానేకాదు

### రాజకీయ హత్యలకు డెన్‌గా మారింది
### పార్టీ అనుమతులపై ఇసి ఆలోచన చేయాలి
### దస్తగిరి హత్యతో వైసిపి నైజం మరింత బయటపడింది
### మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు

అమరావతి,

వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైసీపీకి లేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అనుమతులపైన ఎలక్షన్ కమిషన్ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనక ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పార్టీ చేసిందని విమర్శించారు. మంగళవారం అమరావతి వేదికగా మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడారు. చీకట్లో చంపడం.. పగలు వెళ్లి పరామర్శించడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. పెద్ద దస్తగిరి ఇంట్లో వందల కోట్ల విలువ చేసే డాక్యుమెంట్లు దొరికాయని మంత్రి కొలుసు పార్థసారథి ప్రస్తావించారు. జగన్ మేనమామ, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తుల డాక్యుమెంట్లు, హత్యకు గురైన పెద్ద దస్తగిరి ఇంట్లో ఎలా లభించాయని ప్రశ్నించారు. హత్యకు గురైన పెద్ద దస్తగిరి.. కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్యుడని చెప్పుకొచ్చారు. ఆస్తులు, అధికారం కోసం వైసీపీ నేతలు ఎంతకైనా దిగజారుతారని విమర్శించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి, పెద్ద దస్తగిరి హత్య వరకు వైసీపీ ఒకే తరహా నాటకమాడుతోందని ఎద్దేవా చేశారు. పెద్ద దస్తగిరి హత్యకు ప్రధాన కారకులైన వారు.. ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన పాపాలను ప్రజలు క్షమించరని హెచ్చరించారు. వైసీపీని ఒక రాజకీయ పార్టీగా ప్రజలు చూడటం లేదని.. రాజకీయాల్లో కొనసాగే అర్హత ఆ పార్టీకి లేదని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ధనదాహం, అధికారదాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని ఎద్దేవా చేశారు. జగన్ క్రిమినల్ రాజకీయాలు చేస్తున్నారనే విషయాన్ని.. వైసీపీ కార్యకర్తలు ఇప్పటికైనా ఆలోచించాలని అన్నారు. పెద్ద దస్తగిరి హత్య, బాబాయ్ హత్య, జగన్ కారు చక్రాల కింద నలిగిన కార్యకర్త ఇలా ఎన్నో ఉదాహరణలు జగన్ నైజాన్ని బహిర్గతం చేస్తున్నాయని తెలిపారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి సొంత పార్టీకి చెందిన దస్తగిరిని హత్య చేయటం జగన్ స్వార్థాన్ని తెలుపుతోందన్నారు. తాడేపల్లిలో తనకున్న అనుబంధంలో భాగంగానే దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. హింసా రాజకీయాలు నడిపే వారికి రాష్ట్రంలో చోటు లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి.. వైసీపీకి ఏపీలో చోటు లేకుండా చేయాలని మంత్రి సూచించారు.

# పెద్దదస్తగిరి హత్యపై సిబిఐతో విచారణ చేయించండి

### ప్రస్తుత విచారణ అధికారిపై నమ్మకం లేదు
### మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి భార్య దీప్తి

కడప,

రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైసిపి నేత పెద్ద దస్తగిరి హత్యలో తన భర్త మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని ఆయన సతీమణి బండి దీప్తి వెల్లడించారు. మంగళవారం అంగడి వీధిలోని ఆమె నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్ద దస్తగిరి హత్య కోణం, హత్య విచారణ కోణం వేరువేరుగా ఉన్నాయని పేర్కొన్నారు. తన భర్తకు పెద్ద దస్తగిరికి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. అయితే ఎటువంటి వ్యాపార లావాదేవీలు లేవని చెప్పారు. పెద్ద దస్తగిరి ఇంట్లో నూరు కోట్లు విలువ చేసే డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారని, ఇందులో ఒక లక్ష రూపాయలైనా,ఒక సైట్ అయినా దస్తగిరితో తన భర్త అగ్రిమెంట్ చేసుకోలేదని పేర్కొన్నారు. అలా లావాదేవీలు ఉన్నట్లు నిరూపించాలని తెలిపారు. పెద్ద దస్తగిరి హత్య జరిగిన వారం తర్వాత విచారణ అధికారిని మార్చివేశారని చెప్పారు. ప్రస్తుత ఉన్న అధికారిపై తనకు అనుమానం ఉందన్నారు. కేసును తప్పుదోవ పట్టిస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నట్లు గత అనుభవాల దృష్ట్యా అర్థం అవుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసిపి ని, తన భర్తను టా÷–గ్గ్÷ట్ చేసినట్లు భావిస్తున్నామన్నారు. విచారణ పారదర్శకంగా కొనసాగేందుకు తాము పూర్తిగా సహకరిస్తామన్నారు. భర్త నిత్యానందరెడ్డి తనకు అందుబాటులోకి వస్తే మీడియా సమక్షంలో లొంగిపోవాలని చెబుతానని పేర్కొన్నారు. నిజా నిజాలు నిర్ధారణ కాకుండానే తన భర్తను బలి పశువును చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, సిట్ తో విచారణ చేయించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న విచారణ అధికారిపై తమకు నమ్మకం లేదని తెలిపారు. ఎస్పీ తమ అభ్యర్థనను ఆలకించాలని విజ్ఞప్తి చేశారు. 16 సంవత్సరాల వైవాహిక జీవితంలో తన భర్త ఎలాంటివాడో నాకు బాగా తెలుసునని కన్నీటి పర్యంతమయ్యారు. విచారణకు అన్ని విధాల సహకరిస్తామని చెప్పారు.

# తమిళనాడు తీరప్రాంతానికి వర్షహెచ్చరిక

చెన్నై,

తమిళనాడు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల తీరప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు చెన్నై ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరాలిలా ఉన్నాయి... ఉత్తర కర్ణాటక నుంచి రాష్ట్రం మీదుగా మన్నార్‌వలైకుడ వరకు ఉపరితల ఆవర్తనం నెలకొంది. ఈ కారణం గా, పశ్చిమ కనుమల సరిహద్దు జిల్లాలు, దక్షిణ జిల్లాల సముద్రీతీరప్రాంతాల్లో మంగళ, బుధవారా ల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. తూణరాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంటుంది. రాష్ట్రంలోని అంతర్ జిల్లాల్లో ఈ నెల 23వ తేది వరకు ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల వరకు ఆకాశం మేఘావృతంగా ఉంటూ గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియ్‌సగా నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

4

న్యూస్ వార్ వార్తా పత్రిక

నల్లగొండ

గురువారం,
23 ఏప్రిల్ 2026

# ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతునిస్తాం

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య



**నిజామాబాద్ న్యూస్ వార్ ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ సంస్థ పరిరక్షణకై పొందుపరిచిన అన్ని డిమాండ్లను నెరవేర్చాలని నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు ఏఐటియుసి జిల్లా సమితి సంఘీభావాన్ని తెలియజేసింది. సమ్మె సందర్భంగా పాత కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికుల నిరసన సభలో ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్టీసీ కార్మికులకు సంస్థకు కూడా తీరని అన్యాయం చేసిందని ఆ రోజు సంస్థ పరిరక్షణకై పోరాడిన ఆర్టీసీ కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ జైలులో పెట్టించిందని ఆ సందర్భంలో కమ్యూనిస్టులతోపాటు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు పని చేస్తామని వారి వేతన బకాయిలను చెల్లిస్తామని, రిటైర్ అయిన కార్మికులు దాచుకున్న డబ్బులను వెంటనే ఇస్తామని హామీలు ఇచ్చింది కానీ ఇవాళ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలక్ట్రిసిటీ బస్సులను ప్రైవేట్ సంస్థకు అప్పగించి ఆర్టీసీ ఆదాయాన్ని ప్రైవేటు వ్యక్తుల జేబులు నింపడానికి ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఇది చాలా సిగ్గుచేటు అయిన విషయమని అన్నారు ఎలక్ట్రిసిటీ బస్సులను ప్రభుత్వమే టేకోవర్ చేసుకొని నడిపించాలని. హెయిర్ బస్ డ్రైవర్లను, కాంట్రాక్ట్ డ్రైవర్లను ఆర్టీసీలో పర్మినెంట్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సానుకూలతతో ఆర్టీసీ నాయకత్వాన్ని పిలిచి సమస్యలను పరిష్కరించాలని లేని యెడల ఆర్టీసీలు ఆర్టీసీ కార్మికులు నిర్వహించే పోరాట కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటామని ఆర్టిసి కార్మికులకు మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు రఘురాం నాయక్ చందర్ సాయిలు సంజీవ్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం నేత కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు



**చౌటుప్పల్ న్యూస్ వార్ ప్రతినిధి:**

కోయిలగూడెం లోని చేనేత సహకార సంఘం భవనంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా ఏర్పాటు చేసిన చేనేత కార్మిక వైద్య శిఖరాన్ని సర్పంచ్ కైరం కొండ స్వప్న ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల ఆరోగ్య భద్రతకు సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని అన్నారు. ఈ వైద్య పరీక్షా శిబిరంలో కంటి పరీక్షలు ఎముకల పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు గడ్డం జయశంకర్ పట్టుని హరికృష్ణ యెల్లంబావి బావి సర్పంచ్ గంజి వనజ బాల మోహన్ రెడ్డి ఏడి చంద్రశేఖర్ మండల వైద్యాధికారి సిహెచ్ కాటమరాజు డాక్టర్ సుమన్ డిహెచ్ఎంఓ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు

# సిలబస్ లీడ్ కోఆర్డినేటర్ గా నాంపల్లి వాసి

**నాంపల్లి న్యూస్ వార ప్రతినిధి :**

నిమ్స్ ఏహెచ్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాసులు అలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ రేడియాలజీ మరియు ఇమేజింగ్ టెక్నాలజీ కోర్సు సిలబస్ కరికులమ్ డ్రాఫ్టింగ్ కమిటీకి లీడ్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. నాంపల్లి మండల కేంద్రానికి చెందిన



శ్రీనివాసులు ఈ బాధ్యతను స్వీకరించడం విశేషమని వైద్య విద్యా రంగంలో శ్రీనివాసులు గారికి ఉన్న విశేష అనుభవం, నిబద్ధత, విద్యార్థుల భవిష్యత్తు పట్ల ఉన్న చిత్తశుద్ధి దృష్ట్యా ఈ బాధ్యత వారికి దక్కడం ఎంతో సముచితమని సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి పేర్కొన్నారు. వారి నాయకత్వంలో రూపుదిద్దుకునే సిలబస్ రేపటి రేడియాలజీ టెక్నాలజిస్టులకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాంపల్లి మండల కేంద్రానికి చెందిన వ్యక్తి ఈ స్థాయికి చేరుకోవడం నాంపల్లి కి గర్వకారణమని,స్థానిక యువతకు ప్రేరణగా నిలుస్తారని తెలిపారు. శ్రీనివాసులు గారి సేవలు నిమ్స్‌కే కాకుండా యావత్ తెలంగాణ వైద్య విద్యా రంగానికి గర్వకారణమని కొనియాడారు.

# రాజీనామా చేసిరా మళ్లీ ఎవరు గెలుస్తారో చూద్దాం

## కోమటిరెడ్డికి కూసుకుంట్ల సవాల్

**చౌటుప్పల్ న్యూస్ ప్రతినిధి :**



మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైఖరిని తీవ్రంగా విమర్శించారు. గత 15 సంవత్సరాల నుండి ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఈ ప్రాంతం నుండి వివిధ పదవులు చేపట్టటంతప్ప ఈ ప్రాంతానికి నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలవా అంటూ ప్రశ్నించారు. తాను ఉప ఎన్నికల్లో గెలిచి తెచ్చిన అభివృద్ధి పనులను నేటికి కూడ పూర్తి చేయలేకపోయాడని విమర్శిస్తూ మళ్లీ రాజీనామా చేసి రా ఎవరు గెలుస్తారో చూద్దాం అంటూ సవాల్ విసిరారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల కంటే మునుగోడు నియోజకవర్గాన్ని ఎక్కువగా అభివృద్ధి చేశానని సమస్య పారదోల్లడానికి చౌటుప్పల్ లో పైలాన్ వేసి త్రాగునీరు అందించామని వంద పడకల ఆసుపత్రి తో పాటు రోడ్ల నిర్మించుకున్నామని మునుగోడు నియోజకవర్గానికి సాగు త్రాగునీరు ప్రాజెక్టులు నిర్మించుకున్నామని. తెలియజేస్తూ. సంవత్సర కాలం నుండి ఫ్లైఓవర్ పనులను ఏమాత్రం పట్టించుకోలేదని రాజగోపాల్ రెడ్డిని విమర్శించారు టిఆర్ఎస్ పార్టీ తరపున తాము ధర్నాలు చేశామని అధికారులను కలిసి సమస్యను వివరించగా చౌటుప్పల్ బస్ స్టేషన్ వద్ద అండర్ ప్రాసెస్ ఇవ్వడానికి అధికారులు సుముఖంగా ఉన్నారని అన్నారు. తాను ఉన్న ఉద్యోగాన్ని వదిలి ఉద్యమంలోకి వచ్చిన వాడినని నీలాగా చేయని కాంట్రాక్ట్ పనిలో కూడా బిల్లులు తెచ్చుకున్న కాంట్రాక్టర్ ని కాదని రాజగోపాల్ రెడ్డికి చురకలు వేశారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు దీవిస్ కంపెనీ అవతల నుండి ఆలైన్ మెంట్ మారుస్తామని ఎన్నికల సమయంలో ప్రియాంక గాంధీతో చెప్పించింది మీరు ఇప్పుడు మా బిఆర్ఎస్ పార్టీపై పై నిందలు వేయడం మానుకోవాలని అన్నారు. 13 కోట్లతో జనగాం లో నిర్మించిన వృద్ధాశ్రమాన్ని నియోజకవర్గంలో ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయటం కాదు ప్రభుత్వ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేయాలంటూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిత్యం పాటు పడ్డ తనను విమర్శించే నైతిక హక్కు రాజగోపాల్ రెడ్డికి లేదని హక్కు లేదని కూసుకుంట్ల అన్నారు. ఏదుల ప్రాజెక్టు నుండి మహబూబ్నగర్ జిల్లాకు నీళ్లు వెళుతున్నాయి కానీ డిండి ప్రాజెక్టుకు మాత్రం నీళ్ల వచ్చేలా లేవంటూ వడ్లు కొనుగోలు కేంద్రాలలో ఇంకా వడ్లను కొనుగోలు చేయడం లేదంటూ వస్తాకు పది కిలోలు ధాన్యాన్ని తీసి రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు మునుగోడు నియోజకవర్గ పర్యటన కోసం ఒక ఎంపీని ఒక మంత్రిని కానీ ఇదివరకు తీసుకురా పోవడం శోచనీయమని అన్నారు

# ఫ్లైఓవర్ నిర్మాణ జాప్యానికి ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణం

## చౌటుప్పల్ భాజపా అధ్యక్షురాలు కడారి కల్పన

**చౌటుప్పల్ న్యూస్ వార్ ప్రతినిధి :**



చౌటుప్పల పట్టణంలో హైవే ఫ్లై ఓవర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేయాలని, అదేవిధంగా బస్టాండ్ దగ్గర వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని రీజినల్ ఆఫీసర్ కు బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలంటే ఓ వర్గం సమాధులు అడ్డుగా ఉన్నాయని తెలియజేస్తూ వెహికల్ అండర్ పాస్ నిర్మాణం చేయడానికి కూడ తాము సిద్ధమని ఆర్వో తెలిపినట్లు ఆమె తెలియజేశారు నిన్న స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది సున్నితమైన అంశమని రోడ్డు నిర్మాణం పూర్తి కావాలంటే చాలా సమయం పడుతుందనడాన్ని బిజెపి ఖండిస్తుశీదని గత రెండు సంవత్సరాల నుండి ఫ్లైఓవర్ నిర్మాణం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం మూలంగానే కాలయాపన జరుగుతున్నదిని తద్వారా ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుచున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేకి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మైనార్టీ సోదరులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కారం చేసి పూర్వపు కొలతల ప్రకారం రోడ్డు నిర్మాణం చేయాలని భారతీయ జనతా పార్టీ కోరుచున్నదని తెలిపారు. గతంలో దర్గ రోడ్డు వెడల్పులకు నష్టపరిహారంగా సుమారు కోటి రుపాయలకు పైగా తీసుకున్నారు మరియు అదనపు స్థలం కూడా తీసుకున్నారని, అది ప్రజలకు తెలుసుని అయినా నేటికీ మైనార్టీల అక్రమ కట్టడాలను తొలగించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ అక్రమ కట్టడాలు తొలగించకపోవడంతో సర్వీసు రోడ్డు లేక లక్కారం నుండి చౌటుప్పల్ కి వచ్చే ప్రజలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, చాలామందికి ప్రమాదాలు జరిగి పాలవుతున్నారని అయినా స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ అధికారులు ఎవరు కూడా స్పందించకపోవడం శోచనీయమని ఇలాంటి ప్రజా సమస్యలపై బిజెపి ఎప్పుడు ముందుండి పోరాడుతూ సమస్యలు పరిష్కారమయ్యే విధంగా ప్రజా ఉద్యమాలు చేయడం మొదలుపెట్టాక బీజేపీకి ఎక్కడ పేరు వస్తుందోనని కాంగ్రెస్, బిఆర్ఎస్ మరియు వారి అనుబంధ పార్టీలు తర్వాత స్పందించి ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రజలను మరియు అధికారులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రోడ్డు వంతెన నిర్మాణం విడితి సుమారు 200 మీటర్లు తగ్గటంతోమిగిలిన కోట్లాది రూపాయలు ఏమైనవి అని ప్రశ్నించారు గతంలో సర్వీసు రోడ్డు నిర్మాణం మరియు సర్వీస్ రోడ్డు వెంట ఉండే డ్రైనేజీల నిర్మాణం నాణ్యత లేకుండానే పూర్తి చేశారని సర్వీసు రోడ్డు ఉన్న విడితిని తగ్గించి అండర్ గ్రౌండ్ నిర్మాణం చేసిన విషయం గతంలో బిజెపి ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నా వారు స్పందించక పోవడం వల్ల ఆనాడు చేసిన పొరపాటు కు పట్టణంలోని వ్యాపారులు ఈ ప్రాంతానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందుల గురవుతున్నారని, వ్యాపారాలు సరిగ్గా నడవని పరిస్థితి ఏర్పడిందని చౌటుప్పల్ పట్టణంలో అండర్పాస్ నిర్మాణం అయ్యేంతవరకు మరియు పూర్వపు కొలతల ప్రకారం హైవే పై వంతెన నిర్మాణం జరిగే వరకు ప్రజల పక్షాన బిజెపి పోరాడుతుందని ఆమె తెలియజేశారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షంగౌడ్. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్. కంచర్ల గోవర్ధన్ రెడ్డి. గుజ్జుల సురేందర్ రెడ్డి. ముత్యాల భూపాల్ రెడ్డి. 18వ వార్డు కౌన్సిలర్ బుద్ద సురేష్. 2వ వార్డ్ కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మి. కడారి ఐలయ్య. పోలేపల్లి ముత్తయ్య. వంగల రమాకాంత్. కానుగు శేఖర్. పర్నే శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మకతను అలవర్చుకోవాలి.

విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మకంగా ఆలోచిస్తే నూతన ఆవిష్కరణలు చేయవచ్చని, సాహితీ రంగంలోనూ రాణించవచ్చని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని కస్తూర్బా విద్యాలయాల విద్యార్థులకు క్విజ్, స్టోరీ టెల్లింగ్, చిత్రలేఖనం, నృత్య, నాటక, తదితర పోటీలు నిర్వహించగా విజేతలుగా నిలిచిన వారికి బుధవారం గద్వాల బాలభవన్ లో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలతో పాటు తీరిక ఉన్నప్పుడు విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను చదవాలన్నారు. ముఖ్యంగా ప్రతినిత్యం కొంత సమయాన్ని పత్రికలను చదివేందుకు కేటాయిస్తే విద్యార్థులకు కరెంట్ అఫైర్స్ పై పట్టు వస్తుందన్నారు. దాంతోపాటు క్విజ్ పోటీల్లో అడిగే ప్రశ్నలకు సులువుగా సమాధానాలు చెప్పి విజేతలుగా నిలిచేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే వేసవి సెలవుల్లో గొప్ప రచయితలు రాసిన మంచి పుస్తకాలను చదివి సాహిత్య అభిలాషను పెంపొందించుకోవాలని సూచించారు. స్టోరీ టెల్లింగ్ వంటి పోటీల్లో ప్రతిభ చాటేందుకు సాహిత్యం పై ఆసక్తి పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో విద్యార్థులు కూడా సాహితీవేత్తలుగా కవిత, కథ, నవల, వ్యాస, నాటక, తదితర ప్రక్రియల్లో రచనలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా వారం పాటు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, రెసిడెన్షియల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వంతుగా విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్, ఇతర అధికారులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ విజయలక్ష్మి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డిడబ్ల్యుఓ సునంద, డీవైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, కేజీబీవీ కోఆర్డినేటర్ జ్యోతి, ఇతర అధికారుల పాల్గొన్నారు.

# బీసీ కులాలు ఐక్యత వర్ధిల్లాలి ;

### – నారాయణపేట జిల్లా బీసీ కులాల సంగం నాయకులు వెంకట్ రాములు......

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ కులాలు ఐక్యమత్తంగా ఉండాలని నారాయణపేట జిల్లా బీసీ కులాల సంఘం నాయకులు వెంకట్ రాములు అన్నారు. బుధవారం నాడు పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శివాలయంలో మరికల్ మండల స్థాయి బీసీ కులాల సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో తమ తమ సత్తాను చాటాలన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అనంతరం వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువలతో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు కానుగంటి నారాయణ, మురళి యాదవ్, వెంకట్ రాములు ,బాలకృష్ణ గౌడ్, నరేందర్ గౌడ్, కే. కృష్ణయ్య, గొల్ల కృష్ణయ్య, నర్మద రవికుమార్ గౌడ్, రవికుమార్ గౌడ్, చంద్రయ్య, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,